గఘన విజయాలు

- 55 ఏళ్లు 62 ప్రయోగాలు
- ఇస్రో ప్రస్థానంలో ఎన్నో మైలురాళ్లు
- 99.99 శాతం సక్సెస్ రేట్

సూళ్లూరుపేట : భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) విజయాలలో పీఎస్ఎల్వీ దే అగ్రతాంబూలం. 1963 నవంబర్ 21 తేదీన కేరళలోని తిరువనంతపురం తుంబా ఈక్విటోరియల్ రాకెట్ కేంద్రం నుంచి అమెరికా, జపాన్, ఫ్రాన్స్, రష్యా, ఆనాటి పశ్చిమ జర్మనీ నుంచి దిగుమతి చేసుకున్న 'నైక్ అపాచి' అనే రాకెట్‌ను ప్రయోగించారు. అనంతరం డాక్టర్ విక్రమ్ సారాబాయ్ ఆధ్వర్యంలో 1967 నవంబర్ 20న రోహిణి–75 అనే సౌండింగ్ రాకెట్‌ను పూర్తి స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించి విజయం సాధించారు.

ఆర్యభట్టా ఉపగ్రహాన్ని ఇక్కడే తయారు చేసి..

విక్రమ్ సారాభాయ్ ఆధ్వర్యంలో వాతావరణ పరిశోధనకు సుమారు 1161 సౌండింగ్ రాకెట్లు ప్రయోగించారు. విక్రమ్ సారాభాయ్ మరణానంతరం ప్రొఫెసర్ సతీష్ ధావన్ ఆ బాధ్యతలను తీసుకుని 1975లో మొట్ట మొదటగా ఆర్యభట్ట ఉపగ్రహాన్ని ఇక్కడే తయారు చేసుకుని రష్యా నుంచి ప్రయోగించారు. సొంతంగా రాకెట్ ప్రయోగ కేంద్రం ఏర్పాటు చేసుకున్నాక వంద ప్రయోగాల్లో పీఎస్ఎల్వీ రాకెట్‌లదే అగ్రస్థానం.

60 ప్రయోగాలు విజయవంతం

44 మీటర్ల పొడవు 320 టన్నుల బరువుతో 1400 కిలోలు బరువు కలిగిన ఐఆర్ఎస్–1ఈ అనే ఉపగ్రహాన్ని

పీఎస్ఎల్వీ ప్రస్థానం..

శ్రీహరికోట రాకెట్ కేంద్రం పూర్తి స్థాయిలో రూపాంతరం చెందాక మొదటి ప్రయోగ వేదిక నుంచి 1979 ఆగస్టు 10న ఎస్ఎల్వీ–3 ఇ1 ఉపగ్రహం పేరుతో రాకెట్ ప్రయోగాలకు శ్రీకారం చుట్టారు. ఎస్ఎల్వీ సిరీస్‌లో నాలుగు ప్రయోగాలు, ఏఎస్ఎల్వీ సిరీస్‌లో నాలుగు ప్రయోగాలు చేసిన అనంతరం పోలార్ సన్ సింక్రోనస్ లాంచ్ వెహికల్ (పీఎస్ఎల్వీ) రాకెట్‌ను ఘన, ద్రవ ఇంధనాలతో కలగలసిన రాకెట్‌గా రూపొందించారు. భూమికి 505 నుంచి 730 కిలోమీటర్లు ఎత్తులోని సన్ సింక్రనస్ ఆర్బిట్‌లోకి బరువైన ఉపగ్రహాలు పంపేందుకు అధ్యయనం చేశారు. అప్పటి ఇస్రో చైర్మన్ యూఆర్‌రావు ఆధ్వర్యంలో పీఎస్ఎల్వీ రాకెట్ ప్రయోగాలకు సరైన ప్రయోగ వేదిక అవసరాన్ని గుర్తించి షార్‌లో ఒక వైపు మొదటి ప్రయోగ వేదిక (ఎంఎస్టీ)ని నిర్మిస్తూనే మరో వైపు పీఎస్ఎల్వీ రాకెట్‌కు అవసరమైన ద్రవ ఇంధన మోటార్ పరీక్షలను 1988 నుంచి ప్రారంభించారు. అప్పటి నుంచి 1992 దాకా అనేక పరీక్షలు నిర్వహించి పరిణితిని సాధించారు.

1993 సెప్టెంబర్ 20న మొట్ట మొదటిగా పీఎస్ఎల్వీ–డీ1 పేరుతో ప్రయోగాన్ని నిర్వహించారు. ఆ ప్రయోగం విఫలమైంది. ఆ తరువాత 1994 అక్టోబర్ 15 పీఎస్ఎల్వీ–డీ 2 ప్రయోగం విజయవంతమైంది. ఇప్పటి దాకా చేసిన 62 ప్రయోగాల్లో 60 ప్రయోగాలు విజయవంతమై 99.99 శాతం సాధించింది.



పీఎస్ఎల్వీ రూపకర్తలు వీరే..



నంబి నారాయణన్ శాస్త్రవేత్త | ఈకే మాధవన్ నాయర్, శాస్త్రవేత్త | ఎస్.శ్రీనివాసన్ శాస్త్రవేత్త

పీఎస్ఎల్వీ రాకెట్ తయారు చేయడానికి ఎంతో మంది ఆ నాటి యువ ఇంజినీర్లు శ్రమించినప్పటికీ ముగ్గురు శాస్త్రవేత్తలపేర్లు మాత్రం ముఖ్యంగా వినిపిస్తాయి. నంబి నారాయణన్, డాక్టర్ ఎస్.శ్రీనివాసన్, మాధవన్ నాయర్ కృషి ఫలితమేనని చెప్పొచ్చు. పీఎస్ఎల్వీ రాకెట్లకు ప్రాజెక్టు డైరెక్టర్‌గా మాధవన్ నాయర్ పనిచేశారు. ఇందులో శ్రీనివాసన్ అనే శాస్త్రవేత్త 1994లో జూన్ నుంచి అక్టోబర్ నెల దాకా అతి తక్కువ కాలం షార్ డైరెక్టర్‌గా పనిచేశారు. నంబి నారాయణన్ మాత్రం ద్రవ ఇంధనం తయారు చేసిన శాస్త్రవేత్తగా చరిత్రలో నిలిచిపోయారు. 1988లో యువ శాస్త్రవేత్తలుగా ఉన్న వీరు పీఎస్ఎల్వీ ద్రవ ఇంధన దశల మీద ఎన్నో ప్రయోగాలు చేసి విజయం సాధించారు. వీరంతా టీంగా ఏర్పడి ద్రవ ఇంధన ఇంజిన్ తయారు చేసుకుంటే భవిష్యత్తులో అత్యంత బరువైన ఉపగ్రహాలను పంపించుకునే సామర్థ్యం వస్తుందని నంబి నారాయణన్ ఆధ్వర్యంలో పారిస్‌లో శిక్షణకు వెళ్లారు. ఆయన అభివృద్ధి చేసిన ద్రవ ఇంజిన్లనే ఈ నాటికి ఫ్రెంచి గయానా కౌరూ అంతరిక్ష కేంద్రం వారు వాడుతున్నారు. ఆయన సాధించిన పురోగతితోనే ఈనాడు ద్రవ ఇంజిన్ మోటార్లుతో రాకెట్ ప్రయోగాలను చేసి ప్రపంచంలోనే ఇస్రోకు పేరు ప్రఖ్యాతులు వచ్చాయి.



శ్రీవారి సేవలో.. తిరుమల శ్రీవారి దర్శనానికి వెళుతున్న మాజీ ప్రధాని దేవెగౌడ

పరిసరాల శుభ్రతకు ప్రాధాన్యం

తిరుపతి అర్బన్ : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడానికి ఉద్యోగులు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని డీఆర్వో నరసింహులు తెలిపారు. కలెక్టరేట్‌లో మూడో శనివారం సందర్భంగా స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా డీఆర్వో ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేంద్రరెడ్డి, రోస్‌మాండ్ పాల్గొన్నారు.

'సిందూర్'కు సంఘీభావం

తిరుపతి కల్చరల్ : ఉగ్రమూకలను తుదముట్టించిన ఆపరేషన్ సిందూర్‌కు ముస్లిం పీఠాధిపతులు సంఘీభావం ప్రకటించారు. శనివారం ఈ మేరకు ప్రభుత్వ ఖాజీ కార్యాలయంలో భారత సైనికులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రపంచంలో ఇస్లామిక్ వ్యతిరేక దేశం పాకిస్తాన్ మాత్రమే అని స్పష్టం చేశారు. మదర్సాలకు వెళ్లే పిల్లలను తీవ్రవాదానికి వాడుకుంటోందని మండిపడ్డారు. మత సామరస్యంతో మెలిగే మన దేశంలో ఉగ్రవాదులు దాడులు చేయడం హేయమని ఆవేదన వ్యక్తం చేశారు. భారత సైన్యానికి ముస్లింల మద్దతు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో పీఠాధిపతులు సయ్యద్ షఫీ అహ్మద్ ఖాదరీ, మీర్జా సాహెబ్, హరిపుల్లా ఉస్సేన్, యాసిన్ అహ్మదీ, సాహి అమీన్, చాంద్‌బాషా, జుమ్‌లేషా, టిప్పు ఖాదరీ, ఉస్మాన్ ఖాదరీ పాల్గొన్నారు.

క్లుప్తంగా

స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ



స్టడీ మెటీరియల్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ

తిరుపతి ఎడ్యుకేషన్ : తిరుపతి వరదరాజనగర్‌లోని విశ్వం పాఠశాలలో శనివారం సైనిక్, నవోదయ పోటీ పరీక్షల అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో ఎమ్మెల్సీ ఎంవీ.రామచంద్రారెడ్డి, అపుస్మా రాష్ట్ర అడకమిక్ కోఆర్డినేటర్ వీఆర్.రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పోటీ పరీక్షల స్టడీ మెటీరియల్‌ను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ సైనిక్, నవోదయ, మిలటరీ స్కూల్స్ తదతర పోటీ పరీక్షల్లో విశ్వం విద్యార్థులు సీట్లు సాధిస్తుండడం గర్వకారణమని తెలిపారు. విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న విశ్వం విద్యాసంస్థను అభినందించారు. విశ్వం విద్యాసంస్థ అధినేత ఎన్.విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ గత 34 ఏళ్లుగా అనుభజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యా బోధన అందిస్తూ ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నట్లు తెలిపారు. పోటీ పరీక్షలకు సంబంధించి ఉచిత సమాచారానికి 86888 88802, 93999 76999 నంబర్లలో సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో విశ్వం విద్యాసంస్థ అకడమిక్ డైరెక్టర్ ఎస్.విశ్వచందన్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్వీయూలోని హాస్టళ్ల తనిఖీ

తిరుపతి సిటీ: ఎస్వీయూలో విద్యార్థుల హాస్టల్ గదులు, బ్లాక్‌లను శనివారం రాత్రి వీసీ ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు, వార్డెన్లు, ప్రిన్సిపాల్ తనిఖీ చేశారు. వర్సిటీ హాస్టళ్లలో కొంతమంది అనధికారికంగా తిష్టవేసి విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. దీనిపై గత వారం సాక్షి దినపత్రికలో 'అనధికార వసతి' అన్న శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన అధికారులు తనిఖీలు చేపట్టారు. కొన్ని నెలలుగా అనధికారికంగా, విశ్వవిద్యాలయానికి డబ్బు చెల్లించకుండా విద్యార్థులు వుంటున్న గదులకు తాళం వేశారు. బయట వ్యక్తులు, రాజకీయ పార్టీలకు అనుబంధంగా చెలామణీ అవుతున్న వారు ఐ బ్లాక్, ఎఫ్ బ్లాక్‌లో కొన్నేళ్లుగా వుంటున్నారు. వారిని కట్టడి చేయాలనే ఉద్దేశంతో ఆ రెండు బ్లాక్‌లను తాత్కాలికంగా మూసివేయాలని వార్డెన్లను ఆదేశించారు.

31 వరకు బీఆర్ఏఓయూ డిగ్రీ పరీక్షల ఫీజు చెల్లింపునకు గడువు

తిరుపతి సిటీ: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ వర్సిటీలో డిగ్రీ 2వ, 4వ, 6వ సెమిస్టర్ చదువుతున్న విద్యార్థులు ఈ నెల 31వ తేదీలోపు పరీక్ష ఫీజు చెల్లించాలని ఎస్వీ ఆర్ట్స్ కళాశాలలోని ఆ వర్సిటీ అధ్యయన కేంద్రం రీజనల్ కోఆర్డినేటర్ మల్లికార్జునరావు తెలిపారు. విద్యార్థులు ఈ విషయాన్ని గుర్తించి గడువులోపు ఫీజు చెల్లించాలని కోరారు.

స్వచ్ఛత.. మన బాధ్యత

తిరుపతి, చంద్రగిరి నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాల్లో శనివారం స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో పరిసరాలను పరిశుభ్రం చేశారు. పారిశుద్ధ్య కార్మికులను సత్కరించారు. టోపీలు..ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. పశుపక్ష్యాదుల కోసం నీటి తొట్టెలను అందుబాటులోకి తీసుకువచ్చారు. పలు ప్రాంతాల్లో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణే లక్ష్యమని ప్రతినబూనారు. ప్రతి మూడో శనివారం క్రమం తప్పకుండా స్వచ్ఛతే తమ బాధ్యతగా కృషి చేస్తామని స్పష్టం చేశారు. – తిరుపతి తుడా/ తిరుపతి రూరల్/ తిరుపతి సిటీ/ తిరుపతి అర్బన్



ఎస్వీ మెడికల్ కళాశాలలో..





కార్మికులకు టోపీలు పంపిణీ చేస్తున్న కమిషనర్ మౌర్య, ఎస్పీడీసీఎల్ కార్యాలయంలో..



జలమయం

తిరుపతి నగరంలో శనివారం సాయంత్రం పెనుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. సుమారు 15 నిముషాల పాటు నానా జీభత్సం సృష్టించింది. ఈదురుగాలులకు వాహనదారులు తీవ్రంగా ఇబ్బందిపడ్డారు. తోపుడు బండ్లు.. ఫుట్‌పాత్ వ్యాపారులు పరుగులు తీశారు. ఈ క్రమంలోనే వర్షపు నీటితో వీధులు జలమయమయ్యాయి. గరుడ వారధిపై దాదాపు గంట వరకు రాకపోకలు స్తంభించాయి.

– తిరుపతి తుడా

శ్రీకృష్ణ నగర్‌లో భారీ చోరీ

తిరుపతి క్రైమ్: తిరుపతి నగరం శ్రీకృష్ణ నగర్‌లో గుర్తు తెలియని దుండగులు భారీగా చోరీకి పాల్పడిన విషయం శనివారం వెలుగులోకి వచ్చింది. క్రైమ్ పోలీసుల కథనం మేరకు.. ఎస్వీయూ రిటైర్డ్ ప్రొఫెసర్ పుల్లారెడ్డి శ్రీకృష్ణ నగర్‌లో నివాసం ఉంటున్నారు. ఈ నెల నాలుగో తేదీన ఆయన కుటుంబ సభ్యులతో కలిసి సొంత ఊరికి వెళ్లారు. శుక్రవారం రాత్రి ఇంటి తలుపులు పగులగొట్టి చోరీ చేసినట్టు స్థానికులు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడికి చేరుకుని పుల్లారెడ్డికి సమాచారం అందించారు. పుల్లారెడ్డి సహకారంతో వారి ఇంట్లో పరిశీలించారు. 150 గ్రాముల బంగారు, మూడు కేజీల వెండి చోరీకి గురైనట్టు గుర్తించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి ఫింగర్ ప్రింట్లు సేకరించారు.

తిరుమల పరిశుభ్రత అందరి బాధ్యత

తిరుమల:తిరుమల పరిశుభ్రత అందరి బాధ్యత అని టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి తెలిపారు. తిరుమల బాలాజీ నగర్‌లో శనివారరం స్వచ్ఛాంధ్ర -స్వచ్ఛ తిరుమల కార్యక్రమం నిర్వహించారు. ఆయన తిరుమల స్థానికులకు పారిశుద్ధ్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం వారితో స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. తిరుమల క్షేత్రంలో పరిశుభ్రతను కాపాడుకోవాల్సిన బాధ్యత స్థానికులపై ఉందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఈవో సోమన్ నారాయణ, సీపీఆర్వో డాక్టర్ టి.రవి, ఆరోగ్యాధికారి మధుసూదన్, వీజీవో సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

స్విమ్స్‌లో రక్తపోటు దినోత్సవం

తిరుపతి తుడా : స్విమ్స్ కార్డియాలజీ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ రక్తపోటు దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. కార్డియాలజీ ప్రొఫెసర్ డాక్టర్ వనజాక్షమ్మ మాట్లాడుతూ అధిక రక్తపోటును నియంత్రణలో ఉంచుకునేందుకు యోగా, ధ్యానం చేయాలని సూచించారు. సమతుల ఆహారం తీసుకుంటే రక్తపోటు తగ్గుతుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ హరీష్, డాక్టర్ ఉషారాణిపాల్గొన్నారు.

చిత్తూరు కమిషనర్‌కు ప్రమాదం

పాకాల:ప్రయాణిస్తున్న కారు వెనుకటైరు పంక్చర్ కావడంతో చిత్తూరు నగర పాలక సంస్థ కమిషనర్ నరసింహప్రసాద్ కారు పల్టీలు కొట్టింది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల మేరకు శనివారం సాయంత్రం చిత్తూరు నుంచి తిరుపతి వైపు వెళుతుండగా పూతలపట్టు–నాయుడుపేట జాతీయ రహదారిపై మండల పరిధిలోని గాదంకి సమీపంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాదంలో కమిషనర్‌తో పాటు సీసీ అమర్నాథ్‌రెడ్డి తీవ్రంగా గాయపడ్డారు. కారు డ్రైవర్ సురక్షితంగా బయట పడ్డాడు. కారు టైరు ఒక్కసారిగా పంక్చర్ కావడంతో కారు పల్టీలు కొట్టింది. అదే మార్గంలో పూతలపట్టు ఎమ్మెల్యే మురళి కారులో ప్రయాణిస్తున్న ఆయన పీఏ భాను ప్రమాదాన్ని గమనించి చికిత్స నిమిత్తం ఇద్దరిని తిరుపతి స్విమ్స్ ఆస్పత్రికి తరలించారు.



దెబ్బతిన్న కారు, చికిత్స పొందుతున్న కమిషనరు, సీసీ

భూమనపై ఆరోపణలను సహించం

తిరుపతి కల్చరల్ : శ్రీతాతయ్యగుంట గంగమ్మ జాతర విశిష్టతను దశ దిశలా చాటిన మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డిపై కూటమి నేతలు అసత్య ఆరోపణలు చేస్తే సహించే ప్రసక్తే లేదని గంగమ్మ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ కట్టా గోపీయాదవ్ మండిపడ్డారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. కరుణాకరరెడ్డి గంగమ్మ ఆలయానికి రూ.4కోట్ల అప్పు మిగిల్చారనేవి అసత్య ఆరోపణలని స్పష్టం చేశారు. జాతరను అభాసుపాలు చేసి, తప్పులను కప్పిపుచ్చుకునేందుకు మరొకరిపై నిందలు వేస్తే ప్రజలు క్షమించరన్నారు. గంగమ్మ ఆలయాన్ని తక్కువ సమయంలో అద్భుతంగా పునఃర్మించిన ఘనత భూమనకే దక్కుతుందని తెలిపారు. పారదర్శకంగా టెండర్లు వేసి, అవినీతికి తావు లేకుండా ఆలయం నిర్మించినట్లు వివరించారు. గత ఈవో మునికృష్ణ సమక్షంలో పనులకు సంబంధించిన బిల్లులు అందించామన్నారు. కాంట్రాక్టర్‌కు రూ.4,66,76,773 చెల్లించామని వెల్లడించారు. ఇందుకు కావాల్సిన సాక్ష్యాలన్నీ తమ వద్ద ఉన్నాయని తెలిపారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ నేతలు ధనశేఖర్, శివాచారి, ప్రకాష్, ప్రకాష్ బచ్చు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కట్టా గోపీయాదవ్

మార్కెట్‌లోకి 'కియా కారెన్స్'

చంద్రగిరి : తిరుచానూరు సమీపంలోని హోషి ఆటో ప్రైవేట్ లిమిటెడ్ కియా కార్ షోరూమ్‌లో శనివారం కియా కారెన్స్ నూతన కారును ఆవిష్కరించారు. ఎండీ సి.జగన్నాథరెడ్డి, డైరెక్టర్ చెరకు నిరంజన్, సి.భారతి, సి.హోషిమారెడ్డితోపాటు ముఖ్య అతిథులు పాల్గొన్నారు. ఎండీ మాట్లాడుతూ.. కియా నుంచి విడుదలైన కియా క్లావిస్ కారులో అత్యాధునిక సదుపాయాలు ఉన్నట్లు వెల్లడించారు. రోబస్ట్ 18 హై సేఫ్టీ స్టాండర్డ్, బెస్ట్ ఇన్‌సెగ్మెంట్ 26.62 ఇంచస్ డ్యూయల్ పానోరమిక్ డిస్‌ప్లే పానెల్, డ్యూయల్ పానె పానోరమిక్ సన్‌రూఫ్, బాస్ ప్రీమియం సౌండ్ సిస్టెమ్‌విత్ 8 స్పీకర్ అడాస్ లెవల్ 2 విత్ 20 ఆటానమస్ ఫ్యూచర్ ఉన్నట్లు వివరించారు. 8 రంగుల్లో ఈ కారు అందుబాటులో ఉందన్నారు. కారు బుకింగ్ కోసం 86888 29739 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో షోరూమ్ సీనియర్ మేనేజర్ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.



కారు ఆవిష్కరణలో డైరెక్టర్ హోషిమారెడ్డి తదితరులు

యాత్రలకు ప్రత్యేక రైళ్లు

తిరుపతి అన్నమయ్య సర్కిల్ : వేసవి విహార యాత్రల కోసం ఈనెల 22వ తేదీ నుంచి జులై 13వ తేదీ వరకు ప్రత్యేక రైళ్లను హైదరాబాద్ నుంచి ప్రారంభిస్తున్నట్లు శనివారం ఐఆర్‌సీటీసీ టూరిజం జాయింట్ జనరల్ మేనేజర్ కిశోర్ తెలిపారు. టికెట్ బుకింగ్ కోసం, ఇతర వివరాల కోసం 9701360701, 9281030712, 9281030749, 9281030750, 9281030740 ఫోన్ నంబర్లను సంప్రదించాలని కోరారు.

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి (రెవెన్యూ సెక్షన్, తిరుపతి) Roc. No.REV-1-TTD-47022(32)/51/2020, Dt: 14.05.2025

తిరుమల తిరుపతి దేవస్థానము పరిధిలోని వ్యవసాయ భూములు విస్తీర్ణము ఎక.0.10 సెంట్లు కలిగిన భూమిని కౌలుకి మూడు (03) సంవత్సరములకు మే-2025 నుండి ఏప్రిల్-2028 వరకు ఇవ్వడానికి కార్యనిర్వహణాధికారి గారు నిర్ణయించారు. ఆసక్తి యున్నవారి నుండి సీల్డు టెండర్ ఆహ్వానించడమైనది. టెండర్ సహిత వేలం తేది: 27.06.2025 ఉ॥ 11.00 గం.లకు స్థలము: గ్రామ పంచాయతీ కార్యాలయము, నరసింగాపురం గ్రామము, చంద్రగిరి మండలము, తిరుపతి జిల్లా నందు టెండర్ ఆహ్వానించడమైనది. వివరముల కొరకు తిరుమల తిరుపతి దేవస్థానముల అధికారిక వెబ్‌సైట్ https://www.tirumala.org లేదా ఫోన్ నెం.0877-2264246 పై సంప్రదించగలరు.

Roc No:TTD-40021/10/2025-PRO SEC(Adv No.62) Dt: 17.05.2025 కార్యనిర్వహణాధికారి

సాక్షి క్లాసిఫైడ్స్

Education

COMPUTER EDUCATION

■ ఫ్రీకోర్సులు:DCA,DTP,MS-Office(Lab ఫీ Only),Paidకోర్సులు:DCA,PGDCA,DTP, Tally,MS-Office,C,C++,Java,Python,స్పోకెన్ఇంగ్లీష్ etc.,SSCT,663,భవానీనగర్,తిరుపతి,9440706077

DIRECT FINAL YEAR

■ Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT,B.Tech,Diploma,MA,M.Com,M.Sc, MBA,MCA Regular/lateral entry 9381287629

TUTIONS

■ AB's Maths Tution Centre - By Sowndharya.K Msc Mathematics 8 years of Expertise CBSE/State Board, Class 9 & 10 Mathematics Weekend Batch Available @ Kattamanchi, Chittoor.Call us @8056576047

Real Estate

FLAT FOR SALE

■ తిరుపతి పోస్టల్ కాలనీలో 5 వ క్రాస్‌లో గల అపార్ట్‌మెంట్‌లో 1370, 1700 Sft లతో తూర్పు, పడమర ముఖం గల 2BHK, 3 BHK ఫ్లాట్లు అమ్మకానికి కలదు. ✆ 9666 565 762.

■ శ్రీ బాలాజీ గార్డెన్స్ లేఅవుట్, తనపల్లిలో కార్తికేయ టవర్స్-2లో 2BHK, 1200 Sqft, 24 Hrs Water, 99%వాస్తు, 5ఫ్లోర్స్,20ఫ్లాట్స్,Sqft Rs. 2,800 ప్రతి ఫ్లోర్‌పై నుండి క్రిందకు రూ.100 అదనం,ట్రాన్స్‌ఫారం ఛార్జీలు, జనరేటర్,C.C. కెమెరా కలిపి రూ.1,00,000,కార్‌పార్కింగ్ రూ.1,50,000 GSTఅదనం,బ్యాంక్ లోన్ ,తూర్పు & నార్త్‌ఫేస్ ఫ్లాట్లు కలవు. P.S.యాదవ్,✆ 99658 33399.

■ Tirupati Near Vaikuntapuram Arch L.C.Residency 1st Floor, 106, South Face, 1055 Sft, Fully Wood Work, 95427 06554, 73964 78833.

■ తిరుపతి తాటితోపు దగ్గర జీవోస్ కాలనీలో అపార్ట్‌మెంటు నందు 1750 Sft లతో తూర్పు ముఖం గల 3 BHK ఫ్లాట్లు అమ్మకానికి కలదు. ✆ 96523 24139.

FOR SALE

■ Commercial Building 5287 Sft G+3 Floors, Sale/ Rent , Bahadurpet, Srikalahasthi, Contact Cell: 99338 35165.

HOUSE FOR SALE

■ కె.ఆదినారాయణ, ఫోన్ నెం: 94908 42149, ఉత్తరం నుండి దక్షిణం 34 అ.లు, తూర్పు నుండి పడమర 33 అ.లు, డో.నెం.14-16,కృష్ణారెడ్డి నగర్,1st Cross, ఆటోనగర్, తిరుపతి, North Facing.



PLOT FOR SALE

■ తిరుచానూరు to రేణిగుంట రాకముందే యోగానంద కాలేజీకి ఆనుకొని 40 ఫీట్స్ సీసీ రోడ్స్,UGడ్రైనేజీ,ఎలక్ట్రిసిటీ,Taps,పార్క్‌తో వెంటనే ఇల్లు,Apartment కట్టుకొనే Tuda అప్రూవల్ గల KVRR HighLands వెంచర్‌లో 100% వాస్తు Plotsఅమ్మబడును. Call: 95055 02346.

■ ఎర్రచందనం చెట్లతో రిజిస్ట్రేషన్. ఫైనల్ అప్రూవ్ ప్లాట్లు అతి తక్కువ ధరలో , డైరెక్ట్ ఓనర్, స్పాట్ రిజిస్ట్రేషన్, సంప్ర : 95027 74175, 79959 92114.

■ సూళ్ళూరుపేట టౌన్, సాయినగర్‌లో, ఇళ్ళ మధ్య 30 అంకణాల సౌత్ ఫేసింగ్ స్థలం అమ్మకానికి కలదు. సంప్రదించండి.9441216717, 9800845640

SALE/LEASE

■ Sale / Lease Prime Industrial Property Nagari, 10.7 Acrs of Land with 200,000 Sqft Adjcent to Nagari Railway Station close to Nagari-Tiruttani Bypass Road, 30 mins to Renigunta Airport. Easy Access to Tirupati-Chennai NH & Chennai - Bangalore for Warehouse, MFG , Logistics & Industrial Units. Ph : 9346503399, 9490966593

TOLET

■ తిరుపతి నేతాజీ రోడ్డు, 16-1-17, (కర్నాలవీధి) లో S.V.డిజిటల్ బిల్డింగ్ బాడుగకు ఇవ్వబడును. సెల్లార్, (1133 Sqft) + G+2 (1792 Sqft Each). Contact Cell : 9704590289, 9394647470.

■ M.R.పల్లి, వైకుంఠపురం ఆర్చ్ లోపల, మెయిన్ రోడ్, తిరుపతి నందు 450 Sft షాప్‌కు బాడుగకు ఇవ్వబడును. సంప్ర : 9440046190, 9398439598.

■ చిత్తూరు రామ్‌నగర్ కాలనీ, వినాయకుని గుడి ఆనుకొని 1100 చ.అ./500 చ.అ. షాపింగ్ కాంప్లెక్స్ బాడుగకు ఇవ్వబడును. సంప్ర: కృష్ణమూర్తి, 9440358973, 9676405451.

Services

కంప్యూటర్స్ - ల్యాప్‌టాప్స్

■ కొత్త కంప్యూటర్లు i3/i5/i7 తక్కువ ధరలకు 1సం. వారంటీతో. సెకండ్స్‌కంప్యూటర్లు 6వేలనుండి, సెకండ్స్‌ల్యాప్‌టాప్స్8వేల-25వేలవరకు 6నెలల వారంటీతో కంప్యూటర్ అప్‌గ్రేడ్, ఎక్ఛేంజ్, సర్వీసింగ్ చేయబడును.ప్రయివేట్‌స్కూల్స్,కాలేజీలకు , ఆఫీసులకు బల్క్‌గా తక్కువ ధరలకు ఇవ్వబడును (50% ఇన్‌స్టాల్‌మెంట్స్)S.V.కంప్యూటర్స్,తిరుపతి,8331857429

ASTROLOGY

■ శ్రీ కేరళ మహంకాళి మాంత్రిక జ్యోతిష్యం: మీ ఎటువంటి సమస్యలైనా 5 గం॥లలో శాశ్వత పరిష్కారం. స్త్రీ/పు॥ వశీకరణ. 100% గ్యారంటీ. పండిట్ V.D.Butt - 6304163239.

MARRIAGE SERVICES

వధువు కావలెను

■ BC/49 Yrs/5'.5"/Govt.Job/ జీతం: 94,000 P.M/ డైవర్స్., 1వ, 2వ వధువు కావలెను. Cast No Bar, పిల్లలు ఉన్న ఓకే. Cont. డైరెక్ట్ ✆ 81066 37517.

Wanted

■ తిరుపతిలో ప్రముఖ నర్సింగ్ కాలేజీ హాస్టల్‌లో పనిచేయుటకు లేడి వంట మనుషులు, అకౌంటెంట్ (M), టెలికాలర్స్, PRO, కంప్యూటర్ ఆపరేటర్ (M), అటెండర్స్ కావలెను. భోజనం + వసతి ఫ్రీ. సంప్ర: 70752 56733.

■ Wanted Teachers LKG to10th all subjects most urgent Hindi and English, Salary: 30K to 35K. RTS Olympiad and IIT School Mangalam,Tirupati, ✆7893113557.

■ Tirupati Real Estate Firm Required Marketing Executives, Tele Callers, Attender M/F. Contact Cell: 9441531587.

■ తిరుపతిలో మెడికల్ షాపులో పనిచేయుటకు 5 సం. అనుభవం మరియు ఫ్రెషర్స్ యువతీ యువకులు కావలెను. సంప్ర: 83285 28372, 90591 25981.

■ తిరుపతి, లక్ష్మీపురం సర్కిల్‌లో లేడీస్ హాస్టల్‌లో పనిచేయుటకు వంట మాస్టర్లు, హెల్పర్లు, క్లీనింగ్ లేడీస్,వార్డెన్(Incharge)కావలెను.మంచి జీతం, వసతి సౌకర్యం కలదు. 86390 25364.

■ Teachers for Primary&Pre-Primary, English must, Montessori Trained Candidates preferred, Attractive Salary @ Mangalam , Tirupati, 9686920968, 9866924765.

■ Virtusa కం అద్భుతమైన వ్యాపార అవకాశం లక్షల్లో కమీషన్, బోనాన్జ, అవార్డ్స్, రివార్డ్స్, ఫారిన్ ట్రిప్, లగ్జరీ లైఫ్, Rtd. ఎంప్లాయిస్, చిట్స్, రియల్ ఎస్టేట్, పోస్టల్ ఏజెంట్స్. సంప్ర॥ 9121350779.

తెలుగులైన్లు ప్రకటనకు రూ. 375/- ప్రతి ప్రకటనపై అదనపు లైనుకు రూ.:90/- G.S.T 5% అదనం CONTACT : 9440166091, 9951602970

■ శ్రీనిధి డైరీ సేల్స్ ఆఫీస్, తిరుపతి వారికి కింద తెలిపిన వారు కావలెను. 1) మిల్క్ పార్లర్ నందు పాలు,పాల పదార్థాలు సేల్స్ (అమ్ముటకు) డిగ్రీ పాస్/ఫెయిల్ అయిన వారు కావలెను. జీతం: 15వేలు నుండి 18,000. Age:30సం.లోపల. పురుష అభ్యర్థులు అర్హులు. 2) సేల్స్ ఎగ్జిక్యూటివ్ (మార్కెటింగ్) గా పనిచేయుటకు ఏదైనా డిగ్రీ కల్గి డైరీ / ఇతర మార్కెటింగ్ అనుభం కల్గిన వారు కావలెను. పైన తెలిపిన వాటికి 10th ఒరిజినల్ సర్టిఫికెట్ తో సంప్ర:970400 6865, 94411 51651.

■ Sanitary Napkins సేల్స్ చేయుటకు మహిళలు కావలెను. సంప్రదించండి సెల్: 88970 15318, 63019 43007.

■ ప్రముఖ ఆయుర్వేద కంపెనీ ప్రాజెక్ట్: ఆయుర్వేద షాప్స్, ఆర్గానిక్ సూపర్ మార్కెట్‌లో రాయలసీమ జిల్లాల్లో మార్కెటింగ్ చేయుటకు Male ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Q: ఇంటర్,డిగ్రీ & MBA. 9848270450.

■ If you are Good in Computer Skills, and Typing then Job is yours with best Salary. Salary depends on your Computer Skills and Experience. 9247814439.

■ చిత్తూరులో ఇంటి దగ్గర పనిచేసేందుకు మగ మనిషి కావలెను. కుటుంబానికి ప్రాధాన్యత. వసతి సౌకర్యం కల్పించబడును. జీతం: 15,000/- వరకు. సంప్రదించండి: 91331 88033.

■ విజయవాడలో A/C Rental Events కంపెనీకి డ్రైవింగ్ తెలిసిన హెల్పర్స్, A/C టెక్నీషియన్స్ కావలెను. జీ: 20-25000/- భో+వసతి+ఫ్రీ ట్రైనింగ్. ✆ 99660 44671

■ కస్టమర్స్ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/ పురుషులు, ఆయా, నర్సులు, వంటవారు,RMP&డాక్టర్స్ కావలెను. జీ: 15 వేలు -40వేలు,ఫ్రీరూం+భోజనం.Hyd.9014885406

■ త్రినేత్ర హోంకేర్ నందు వృద్ధులను, పేషేంట్లను, చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను.ఉచిత వసతి భోజనం, జీతం 18K. ఫోన్: 8520880099, 8520874499

■ తిరుపతిలోని ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు GNM / ANM నర్సులు, 10th & ఇంటర్ చదివిన స్టాఫ్ (Female) కావలెను. 9440469718, 9963139841.

■ లక్ష్మీస్ డిజైనర్ ఎంపోరియంలో హేమింగ్, ఫాల్స్ వేయడానికి అనుభవం కలిగిన ఇద్దరు లేడీస్ కావలెను. సంప్రదించండి సెల్: 9966129199.

■ తిరుపతి SBB Medicare లో సీనియర్ ఫార్మాసిస్టులు కావలెను. అర్హత: B/D/ M.Pharmacy, Pharma-D with Exp. Sal:Rs.15,000-18,000. 9246873222.

■ Wanted Experienced Lecturer to teach English for Intermidiate. Contact Cell : 9440740205

■ ప్రముఖ కొరియర్ సర్వీస్ కంపెనీ నందు పనిచేయుటకు డెలివరీ బాయ్స్ కావలెను నెలకి 30వేలు సంపాదించుకునే అవకాశం సంప్ర: 9494820030

■ Shriram Life Insurance Company లో పుత్తూరు, చంద్రగిరి, పీలేరు, పుంగనూరు, పలమనేరు, కుప్పం బ్రాంచిల లో పనిచేయుటకు బ్రాంచి మేనేజర్లు మరియు అన్ని మండలాలలో పనిచేయుటకు Business Development Executives కావలెను (Two Wheeler Must), Q: Any Degree, ఆకర్షణీయమైన జీతం + ఇన్‌సెంటివ్స్. Contact Cell:77023 00292, 87904 22770.

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బుల ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి హెల్త్‌కేర్

CARDIOLOGY

■ డా॥ సి.వెంకటరమణ, M.D, D.M (కార్డియాలజి), ప్రముఖ గుండె వైద్య నిపుణులు, సంపూర్ణ గుండె చికిత్స, 2D ఇకో, చిన్నపిల్లల గుండె స్కానింగ్, ఆంజియోగ్రామ్, ఆంజియోప్లాస్టీ, వెంటిలేటర్ సదుపాయం, APSPDCL, Govt. ఉద్యోగస్తులకు రీ ఇంబర్స్‌మెంట్ సౌకర్యం. గుండెకు సంబంధించిన ఏ సమస్యకైనా సంప్ర: వెంకటరమణ గుండె & మెటర్నిటీ హాస్పిటల్, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి, ✆ 9490109100, 0877 - 2258183.

DIABETALOGIST

■ Best Diabetes Physician in Tirupati. Reva Diabetes Clinic, Dr.Rekha Kattula, MBBS, DFM (UK), F.Diab (M.Sc Diabetes, UK). Contact Cell: 6301632678.

EYE CARE CENTRE

■ డా.P.A.S.చలపతిరెడ్డి,MS(Oph),డా. I.Thanusha M.S(Oph), సప్తగిరి ఐ కేర్ సెంటర్, TML Bypass Rd,TPT,కంటి వైద్యనిపుణులచే కంటిపరీక్షలు,ఆపరేషన్లు&జర్మన్ టెక్నాలజీతోపవర్ అద్దాలు వాడుతున్న వారికి లాసిక్ లేజర్ చికిత్సచేయబడును.వీరు(మధురై),Bangalore,Hyd, చెన్నైలోప్రత్యేక శిక్షణపొందినారు.(Govt.Empo's రీఇంబర్స్‌మెంట్Insurance &(EHS)ఆరోగ్యశ్రీ 2280488,9849012366,Time:9.30A.M-8P.M.

NEUROLOGIST

■ డా॥M.సుధాకర్‌రావు, M.D (Gold Medalist) D.M. (Neurology) అన్ని రకముల మెదడు, వెన్నుపూస,నరముల జబ్బులు చూడబడును, సుధాకర్ న్యూరో క్యూర్, రెడ్డి & రెడ్డి కాలని, వెంకటరమణ హాస్పిటల్ ప్రక్కన,తిరుపతి, 0877-2250600,9949916060

క్లుప్తంగా

ఆక్రమణపై ఆవేదన


మాట్లాడుతున్న బాధితుడు రవి

తిరుపతి కల్చరల్ : ప్రభుత్వ భూమిని కబ్జా చేసి వెంచర్ వేసిన అక్రమార్కులు దారి కోసం తమ స్థలం కూడా ఆక్రమించారని బాధితుడు నాగముంతల రవి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. రేణిగుంట మండలం కృష్ణాపురం పంచాయతీలో సర్వే నంబర్ 308/8లో తమకు పిత్రార్జితంగా 3.30 ఎకరాల భూమి ఉందన్నారు. ఈ క్రమంలో రేణిగుంట సీఐగా పనిచేసిన అంజుయాదవ్, ఆమె భర్త గంగాధరం, తమ్ముడు అంజి కలిసి అదే ప్రాంతంలోని ప్రభుత్వ భూమిని కబ్జా చేసి వెంచర్ వేశారని ఆరోపించారు. వారి ప్లాట్లకు దారి కోసం తమ భూమిలో ఎకరా ఆక్రమించుకున్నారని, ఆమేరకు రెవెన్యూ రికార్డుల్లో సైతం తమ వివరాలు తీయించేశారని మండిపడ్డారు. దీనిపై కలెక్టర్ స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

ఆర్యవైశ్య సంఘానికి అవార్డు


అవార్డు, ప్రశంసాపత్రం చూపుతున్న నేతలు

తిరుపతి కల్చరల్ : నగరంలోని ప్రధాన కూడళ్లలో గ్రీన్ మ్యాట్స్ ఏర్పాటు చేసి సేవా నిరతిని చాటుకున్న ఆర్యవైశ్య సంఘానికి కార్పొరేషన్ కమిషనర్ మౌర్య శనివారం హిట్ ద బీట్ అవార్డు, ప్రశంసా పత్రం ప్రదానం చేశారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని కూడళ్లలో గ్రీన్ మ్యాట్స్ ఏర్పాటు చేయిస్తామని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దిండుకుర్తి నరసింహులు తెలిపారు.

ఈఎస్ఐ ఆధ్వర్యంలో చలివేంద్రం


చలివేంద్రం ప్రారంభిస్తున్న డాక్టర్ శ్యామ్‌బాబు

తిరుపతి తుడా : రాయలచెరువు రోడ్డులోని ఈఎస్ఐ ఆస్పత్రి ఆధ్వర్యంలో శనివారం చలివేంద్రం ప్రారంభించారు. ఆస్పత్రి మెడికల్ సూపరింటెండ్ శ్యామ్‌బాబు మాట్లాడుతూ వేసవి నేపథ్యంలో రోగులు, పాదచారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. అలాగే ఆస్పత్రి ఎదుట మూగ జీవుల కోసం నీటి తొట్టెలను ప్రారంభించినట్లు వెల్లడించారు.

అవగాహనతో పాదాల సంరక్షణ

తిరుపతి కల్చరల్ : షుగర్ వ్యాధి గ్రస్తులు అవగాహనతో పాదాల సమస్యలను గుర్తించి చికిత్స పొందడం సంరక్షించుకోవచ్చని తిరుపతి ట్రామా కేర్ సెంటర్ డాక్టర్ సురేఖ తెలిపారు. శనివారం మంగళం రోడ్డులోని ఆస్పత్రిలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. పలువురికి డయాబెటిక్ ఫుట్ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అలాగే 23వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 9 నుంచి రాత్రి 7 గంటల వరకు ఉచిత రక్తపోటు వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా పలువురికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.

మ్యూజియాలపై అవగాహన

తిరుపతి సిటీ : సమకాలీన సమాజంలో మ్యూజియాల పాత్రపై విద్యార్థులకు ఎస్‌జీఎస్ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ అవగాహన కల్పించారు. శనివారం ఈ మేరకు ప్రపంచ వస్తు ప్రదర్శన శాలల దినోత్సవం సందర్భంగా కళాశాలలో 'వేగంగా మారుతున్న సమాజంలో మ్యూజియాల భవిష్యత్తు' అనే అంశంపై ఆన్‌లైన్ ఉపన్యాస కార్యక్రమం నిర్వహించారు. పాండిచ్చేరికి చెందిన అరబిందో సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ రీసెర్చ్ ప్రొగ్రామ్ డైరెక్టర్ డాక్టర్ మలపాక ఇందిర, చరిత్ర విభాగం హెచ్ఓడీ కె.భాస్కర్, డాక్టర్ వినోద్ పాల్గొన్నారు.

రుయాలో 'బీట్ ద హీట్'


రుయాలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

తిరుపతి తుడా : రుయా ఆస్పత్రిలో శనివారం బీట్ ద హీట్ కార్యక్రమం నిర్వహించారు. సూపరింటెండెంట్ డాక్టర్ రాధ, జేడీ అడ్మిన్ కనకనరసారెడ్డి ఆధ్వర్యంలో వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలపై రోగులు, సిబ్బందికి అవగాహన కల్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించి కశ్యప ఫౌండేషన్ సహకారంతో మొక్కలు నాటారు. ఏఆర్ఎంఓ డాక్టర్ హరికృష్ణ, స్వచ్ఛాంధ్ర నోడల్ అధికారి శశిధర్, శానిటరీ అధికారి ప్రకాష్, కశ్యప ఫౌండేషన్ ప్రతినిధి సీహెచ్ఎంఎస్ రాజు, డాక్టర్ రోజారమణి, డాక్టర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

'చలో విజయవాడ' పోస్టర్ ఆవిష్కరణ

తిరుపతి అర్బన్ : ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జూన్ 5వ తేదీన చలో విజయవాడ నిర్వహించనున్నట్లు ఏపీ ప్రభుత్వోద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేఆర్ సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ కుమార్ తెలిపారు. శనివారం అలిపిరి రోడ్డులోని ఖజానా కార్యాలయం వద్ద పోస్టర్ ఆవిష్కరించారు. నేతలు లక్ష్మీపతి, ప్రసాద్‌రెడ్డి, సుబ్బరాయుడు, మధుబాబు, పురుషోత్తం రెడ్డి, లక్ష్మీకర్‌రెడ్డి, రెడ్డి కిరణ్, రాజేష్, మధు, రామచంద్ర పాల్గొన్నారు.

వేసవి.. మనసైనవి!



సమ్మర్ స్పెషల్

వేసవి సెలవులను విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటున్నారు. మనసుకు నచ్చిన క్రీడల్లో రాణించేందుకు శిక్షణ పొందుతున్నారు. మైదానాల్లో తమ ప్రతిభకు మెరుగులు దిద్దుకుంటున్నారు. ఈ క్రమంలోనే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంపుల్లో కఠోర సాధన చేస్తున్నారు. ప్రధానంగా శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌తోపాటు ఇతర ప్రైవేట్ శిబిరాల్లోనూ వివిధ ఆటలను ఎంపిక చేసుకుని ముమ్మరంగా ట్రైనింగ్ తీసుకుంటున్నారు. తల్లిదండ్రులు సైతం పిల్లలను ఆటవిడుపుగా దగ్గరుండి శిక్షణ ఇప్పిస్తున్నారు. చదువుతోపాటు క్రీడల్లోనూ సత్తా చాటేలా ప్రోత్సహిస్తున్నారు.

– తిరుపతి సిటీ


శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో స్కేటింగ్ చేస్తున్న పిల్లలు

- సమ్మర్ క్యాంపుల్లో బిజీగా విద్యార్థులు
- క్రీడాకారులతో కళకళలాడుతున్న మైదానాలు
- నచ్చిన ఆటల్లో కఠోర సాధన చేస్తున్న పిల్లలు
- ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులు, శిక్షకులు



క్రికెట్ అంటే ప్రాణం



మాకు క్రికెట్ అంటే ప్రాణం. అందులోనే శిక్షణ తీసుకుంటామని తల్లిదండ్రులకు చెప్పాం. వేసవి సెలవులు కావడంతో మమ్మల్ని ఎస్వీ ఆర్ట్స్ కళాశాలలోని శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో చేర్పించారు. ప్రతి రోజు క్రమం తప్పకుండా మా అమ్మానాన్న ఇక్కడి శిబిరానికి తీసుకువస్తున్నారు. పూర్తి స్థాయిలో మెలుకువలు నేర్చుకుని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించడమే మా లక్ష్యం.

– జితేశ్రీ, తోషిక, 4వ తరగతి

బాస్కెట్ బాల్ నేర్చుకుంటున్నా



చక్కగా చదువుకుని పరీక్షలు బాగా రాశా. ఇక వేసవి సెలవులు రావడంతో బాస్కెట్ బాల్ నేర్చుకోవాలని శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో కోచ్ జేమ్స్ సార్ ఆధ్వర్యంలో శిక్షణ తీసుకుంటున్నా. ఇప్పుడిప్పుడే బేసిక్స్ నేర్పిస్తున్నారు. బాస్కెట్ బాల్ గేమ్‌ను పూర్తి స్థాయిలో నేర్చుకోవాలని పట్టుదలతో కఠోర సాధన చేస్తున్నా. మా తల్లిదండ్రులు ప్రతి రోజూ ఉదయం శిక్షణ శిబిరానికి తీసుకువస్తున్నారు. సుమారు 2గంటల పాటు ప్రాక్టీస్ చేస్తున్నా

– హితేష్, 10వతరగతి


ఫుట్‌బాల్ శిక్షణ కోసం గ్రౌండ్‌లో వేచివున్న బాలబాలికలు

స్కేటింగ్‌లో తర్ఫీదు



కొంత కాలం నుంచి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో శిక్షణ తీసుకుంటున్నా. వేసవి సెలవులు కావడంతో పూర్తి స్థాయిలో ట్రైనింగ్ పొందుతున్నా. జాతీయ స్థాయిలో రాణించాలనే లక్ష్యంతో సాధన చేస్తున్నా. కోచ్ ప్రేమ్ సార్ ఆధ్వర్యంలో వందల మంది చిన్నారులు స్కేటింగ్‌లో శిక్షణ పొందుతున్నారు. ఏడాదిగా పాఠశాలలో చదువులు, పరీక్షలతో బిజీ బిజీగా గడిపాం. ప్రస్తుతం సెలవులు కావడంతో నాతో పాటు మా స్నేహితులు అందరూ వివిధ ఆటల్లో శిక్షణ తీసుకుంటున్నారు.

– లిఖిత, 8వతరగతి

స్విమ్మింగ్‌పై ఆసక్తి



వేసవి సెలవులు రావడంతో నాకు చాలా ఇష్టమైన స్విమింగ్ నేర్చుకోవాలనుకున్నా. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో శ్రీనివాస స్పోర్ట్స్ కంప్లెక్స్‌లోని వేసవి శిక్షణ శిబిరంలో చేరా. ఇక్కడ చాలా బాగా శిక్షణ ఇస్తున్నారు. ఈత నేర్చుకోవడమే కాకుండా శరీరానికి పూర్తి స్థాయి వ్యాయామం ఉంటుంది. ఈ ఏడాది స్విమ్మింగ్ నేర్చుకుని, వచ్చే ఏడాది వేసవి సెలవులలో మరో గేమ్ నేర్చుకోవాలనుకుంటున్నా.

– వర్షిణి, 5వతరగతి

బాడ్మింటన్‌లో శిక్షణ



వేసవి సెలవులలో మా నాన్నతోపాటు ప్రతి రోజూ గ్రౌండ్‌కు వస్తున్నాం. ఎంతో ఇష్టంతో బాల్ బ్యాడ్మింటన్ నేర్చుకుంటున్నాం. రెండు గంటల పాటు ప్రాక్టీస్ చేస్తున్నాం. మళ్లీ ఇంటికి వెళ్లిన తర్వాత చక్కగా చదువుకుంటున్నాం. సాయంత్రం గ్రౌండ్ చేరుకుని బ్యాడ్మింటన్ ఆడతాం. నాన్నగారే మాకు గురువు. సెలవును సద్వినియోగం చేసుకుంటున్నాం. చదువుతోపాటు ఆటల్లో శిక్షణ పొందుతున్నాం. – శ్యామ్‌సుందర్, 6వతరగతి, లేఖన 3వ తరగతి

ఫుట్‌బాల్ అంటే ఇష్టం



వేసవి సెలవులు అంటేనే ఆటల సమయం. నాకు ఇష్టమైన ఫుట్‌బాల్‌లో శిక్షణ తీసుకుంటున్నా. నాతో పాటు మా ఫ్రెండ్స్ చాలా మంది సమ్మర్ క్యాంప్‌లో చేరాం. ఇస్కాన్ టెంపుల్ సమీపంలోని వినాయకనగర్ క్వార్టర్స్ గ్రౌండ్‌లో కోచ్ లోకేష్ సార్ మాకు ఉచితంగా శిక్షణ అందిస్తున్నారు. ప్రతి రోజు ఉదయం గ్రౌండ్‌కు వచ్చి రెండు గంటల పాటు ఫుట్‌బాల్ ఆడుతున్నా.

– యోక్షిత, 6వ తరగతి

నోటీస్ బోర్డు

- ఇస్కాన్ రోడ్డులోని రామకృష్ణ మిషన్ ఆశ్రమంలో ఉదయం 10 గంటలకు సంస్కార శిబిరం ముగింపు సమావేశం.
- ఏర్పేడు మండలం ముసిలిపేడులోని బత్తినయ్య కోనలో ఉదయం 7 గంటలకు కన్నప్ప చిత్ర బృందం పర్యటన.
- వేమన విజ్ఞాన కేంద్రంలో ఎస్‌జీటీ అభ్యర్థులకు ఉదయం 9.30 గంటలకు డీఎస్సీ మెగా మోడల్ పరీక్ష-1
- తిరుచానూరులో సాయంత్రం 6.45 గంటలకు గజ వాహనంపై పద్మావతీదేవి ఊరేగింపు.
- భవానీనగర్‌లోని రోటరీ క్లబ్‌లో మెగా ఆక్యుప్రెజర్ వైద్యశిబిరం.
- రాష్ట్ర నాయీబ్రాహ్మణ ఉద్యోగుల సాంస్కృతిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అన్నారావు సర్కిల్‌లోని పట్టా కాంప్లెక్స్‌లో ఉదయం 10 గంటలకు కళాకారుడు గంగులప్పకు సత్కారం.
- అన్నమాచార్య కళామందిరంలో ఉదయం 10 గంటలకు సాహితీ సదస్సు, సాయంత్రం 6 గంటలకు అన్నమాచార్య కళామందిరం, మహతి కళాక్షేత్రంలో సంకీర్తన కచేరీలు.
- ప్రపంచ రక్తపోటు దినోత్సవం సందర్భంగా మంగళం రోడ్డులోని సహస్ర హాస్పిటల్‌లో ఉదయం 9 నుంచి రాత్రి 7 గంటల వరకు ఉచిత బీపీ వైద్యశిబిరం.

బస్టాండ్‌లో 'అనౌన్స్‌మెంట్'


అనౌన్స్‌మెంట్‌ను ప్రారంభిస్తున్న డీపీటీఓ వెంకట్రావ్

తిరుపతి అర్బన్ : సెంట్రల్ బస్టాండ్‌లో ఆటోమేటిక్ అనౌన్స్‌మెంట్ సిస్టమ్‌ను డీపీటీఓ వెంకట్రావ్ శనివారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటి వరకు విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు బస్టాండ్లలో మాత్రమే ఈ సౌకర్యం ఉందని వెల్లడించారు. అయితే తొలి దశగా రిజర్వేషన్ సర్వీసులకు మాత్రమే వాడుతున్నట్లు వివరించారు. కండక్టర్ టిక్కెట్ ఇచ్చే టిమ్ మిషన్‌లో ఏర్పాటు చేసిన మైక్రో చిప్ ద్వారా బస్సు తిరుపతి బస్టాండ్‌కు 500 మీటర్ల దూరంలో ఉన్నప్పుడే సంబంధిత ప్లాట్‌ఫామ్ వద్ద ఆటోమేటిక్ అనౌన్స్‌మెంట్ వచ్చేస్తుందని తెలిపారు. ఏ మార్గంలో ఎక్కడికి బస్సు వెళుతుందో స్పష్టంగా వివరిస్తుందన్నారు. కార్యక్రమంలో ఏటీఎం రామచంద్రనాయుడు, సీఐ సంధ్యారాణి, ఈఈ లక్ష్మీనారాయణ, ఈఆర్ కుమార్, పురుషోత్తం, హర్ష పాల్గొన్నారు.

వైభవంగా వసంతోత్సవాలకు శ్రీకారం


తిరుమంజనం నిర్వహిస్తున్న అర్చకులు

చంద్రగిరి : శ్రీనివాసమంగాపురంలోని శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామివారి వార్షిక వసంతోత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. తొలుత స్వామివారిని వసంత మండపానికి వేంచేపు చేసి ఆస్థానం నిర్వహించారు. అనంతరం ఉత్సవర్లకు వేడుకగా స్నపన తిరుమంజనం జరిపించారు. సాయంత్రం కనులపండువగా ఊంజల్ సేవ చేపట్టారు. ఈ క్రమంలోనే దేవదేవేరులను తిరుచ్చిపై కొలువుదీర్చి ఊరేగించారు.

నేడు స్వర్ణరథోత్సవం

వసంతోత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు స్వర్ణ రథోత్సవం నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆలయంలో నిత్యకల్యాణోత్సవం సేవను టీటీడీ రద్దు చేసింది.

అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకోవాలని డిమాండ్


మాట్లాడుతున్న ముప్పాళ్ల నాగేశ్వరరావు

తిరుపతి కల్చరల్ : అగ్రిగోల్డ్ బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం గంధమనేని శివయ్య భవన్‌లో అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు .ఆయన మాట్లాడుతూ ఇకూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 6 నెలల్లోపు అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని స్పష్టం చేశారు. కొన్ని జిల్లాల్లో అగ్రిగోల్డ్ భూముల్లోని జామాయిల్ చెట్లను కొంత మంది అక్రమంగా నరికేసి అమ్ముకుంటున్నారని ఆరోపించారు. వెంటనే అగ్రిగోల్డ్ ఆస్తులు అమ్మి బాధితులకు డబ్బులు చెల్లించాలని కోరారు. నేతలు ఉమాశంకర్, జయచంద్ర, జయరామయ్య, రెడ్డిపల్లి సురేష్, కె.జయంతి పాల్గొన్నారు.

తుడా టవర్స్ పనుల పరిశీలన

తిరుపతి తుడా : అన్నమయ్య కూడలి వద్ద నిర్మిస్తున్న తుడా టవర్స్ పనులను కమిషనర్, తుడా ఉపాధ్యక్షులు మౌర్య పరిశీలించారు. శనివారం ఈ మేరకు పనుల పురోగతిపై అధికారులతో సమీక్షించారు. నిర్దేశిత సమయంలో నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. నాణ్యతాప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. సమావేశంలో ఎస్ఈ కృష్ణా రెడ్డి, ఈఈ రవీంద్ర పాల్గొన్నారు.

చెత్తపై నిఘా నేత్రం

తిరుపతి రూరల్ : పూతలపట్టు–నాయుడుపేట జాతీయ రహదారిపై మదర్ డెయిరీ నుంచి తిరుచానూరు వరకు సీసీ కెమరాలను ఏర్పాటు చేస్తున్నారు. రోడ్డు ఇరువైపులా పలువురు చెత్త వేసి నిప్పు పెడుతుండడంతో ఆ మార్గంలో ప్రయాణించేవారు తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారు. ఈ క్రమంలో చెత్త వేయకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఎవరైనా చెత్త వేస్తే ఆయా పంచాయతీల కార్యదర్శులపై చర్యలు తప్పవని హెచ్చరించినట్లు సమాచారం. ఈ మేరకు పలువురు పంచాయతీ కార్యదర్శులకు నోటీసులు సైతం జారీ చేసినట్లు తెలిసింది. దీంతో శనివారం గాంధీపురం పంచాయతీ సర్పంచ్ లక్ష్మీశివ, కార్యదర్శి లతశ్రీ ఆధ్వర్యంలో మదర్ డెయిరీ వద్ద రెండు కెమెరాలు, అగ్రహారం సర్కిల్ వద్ద ఒక కెమెరా ఏర్పాటు చేయించారు.

వేతనం అడిగితే దూషణ

తిరుపతి తుడా : రుయా ఆస్పత్రిలో పారిశుద్ధ్య కార్మికులకు వేతన వెతలు తీరడం లేదు. కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినప్పటికీ కాంట్రాక్టర్లు మాత్రం పట్టించుకోవడం లేదు. శనివారం ఈ క్రమంలో భాను అనే పారిశుద్ధ్య కార్మికురాలు తన మూడు నెలల వేతన బకాయిలను చెల్లించాలని కాంట్రాక్ట్ సంస్థ సూపర్‌వైజర్ వెంకటేష్‌ను అడిగింది. సదరు సూపర్‌వైజర్ వేతనం ఇవ్వకపోగా ఆ మహిళను అసభ్యంగా దూషించాడు. ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అంటూ దౌర్జన్యానికి పాల్పడ్డాడు. దీంతో కన్నీటిపర్యంతమైన భాను వెంటనే అధికారులకు మొరపెట్టుకుంది. జీతం అడిగితే రౌడీయిజం చేస్తున్నారంటూ ఫిర్యాదు చేసింది. అయితే అధికారులు కూడా కాంట్రాక్ట్ సంస్థపై చర్యలు తీసుకునేందుకు వెనకడుగు వేస్తుండడం గమనార్హం.

కవితాత్మకంగా అన్నమయ్య వర్ణన


మాట్లాడుతున్న ఆచార్య భూమయ్య

తిరుపతి అన్నమయ్యసర్కిల్ : సహజ కవితాత్మకంగా అన్నమాచార్యులు రచనల్లో వర్ణన ఉంటుందని తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు ఆచార్య అనుమాండ్ల భూమయ్య తెలిపారు. అన్నమయ్య 617వ జయంతోత్సవాల సందర్భంగా శనివారం అన్నమాచార్య కళా మందిరంలో సాహితీ సదస్సు నిర్వహించారు. అన్నమయ్య పదం, వెంగమాంబ పద్యము అనే అంశంపై ఆయన మాట్లాడారు. అన్నమయ్య కవిత్వంలో జీవుడు అనే అంశంపై ఆచార్య తాడేపల్లి పతంజలి ప్రసంగించారు. తాళ్లపాక వాఙ్మయం, విరాట స్వరూపం అనే అంశంపై హైదరాబాద్‌కు చెందిన గంధం బసవ శంకరరావు మాట్లాడారు. సాయంత్రం మహతి కళాక్షేత్రంలో డాక్టర్ పి.రమణ వాణి నిర్వహించిన గాత్ర కచేరీ అలరించింది. అన్నమాచార్య ప్రాజెక్టు ప్రత్యేక అధికారి డాక్టర్ మేడసాని మోహన్, ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ లత కళాకారులను అభినందించారు.

ఘనంగా చిన్నియాదవ్ జన్మదినోత్సవం


చిన్నియాదవ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న నేతలు

తిరుపతి రూరల్ : వైఎస్సార్‌సీపీ ఉమ్మడి చిత్తూరు జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు చిన్నియాదవ్ పుట్టిన రోజు వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేత ఉపేంద్రరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు మునీశ్వరరెడ్డి, ఎంపీపీ మూలం చంద్రమోహన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ విడుదల మాధవరెడ్డి, సర్పంచ్‌లు రవి, వెంకటరమణ, కోటేశ్వరరావు, శేఖర్, నేతలు శివశంకర్‌రాజు, మన్నూరు శివ, రాజయాదవ్, మల్లారపు వాసు, కరమలవల్లీ, తంబిరెడ్డి పాల్గొన్నారు.

సేవలకు 'పురమిత్ర'


యాప్‌ను ఆవిష్కరిస్తున్న కమిషనర్

తిరుపతి తుడా : నగరపాలక సంస్థకు సంబంధించిన సేవలను ప్రజలకు సులభంగా అందించేందుకు పురమిత్ర యాప్ ఉపయోగపడుతుందని కమిషనర్ మౌర్య తెలిపారు. శనివారం ఈ మేరకు కార్పొరేషన్ కార్యాలయంలో యాప్‌ను ఆవిష్కరించారు. డిప్యూటీ కమిషనర్ అమరయ్య పాల్గొన్నారు.

పాడి చెరువులో తోడేళ్లు!


మట్టిని అక్రమంగా తవ్వుతున్న దృశ్యం

తిరుపతి నగర శివార్లలో మట్టి మాఫియా రెచ్చిపోతోంది. పురాతన పాడి చెరువును చెరబట్టి యథేచ్ఛగా మట్టి తవ్వకాలు సాగిస్తోంది. టీడీపీ నేతల కనుసన్నల్లోనే దందా కొనసాగుతోంది. అధికారులు అడ్డుకునేందుకు యత్నించినా ప్రయోజనం లేకుండా పోతోంది. పురాతన కాలం నాటి నీటి వనరును ధ్వంసం చేస్తుండడంపై స్థానిక ప్రజానీకం మండిపడుతోంది.


గుంతలమయంగా పాడి చెరువు

- యథేచ్ఛగా మట్టి తవ్వకాలు
- టీడీపీ నేతల కనుసన్నల్లో దందా
- ఆందోళనతో ఆయకట్టు రైతులు

సాక్షి, టాస్క్‌ఫోర్స్ : తిరుపతి రూరల్ మండలంలోని పాడి చెరువు సుమారు వంద ఎకరాల విస్తీర్ణంలో ఉంది. దాదాపు 500 ఎకరాల ఆయకట్టుతో రైతులను ఆదుకుంటోంది. పాడి పేట, ముండ్లపూడి గ్రామాలను సస్యశ్యామలం చేస్తోంది. ఏళ్ల తరబడి వందల ఎకరాలకు నీరందించిన పాడి చెరువును మట్టి మాఫియా చెరబట్టింది. విచక్షణారహితంగా మట్టి తవ్వేస్తోంది.

నమ్మించి.. నగదు వసూలు

చెరువు మట్టి చేనుకు పుష్టిగా ఉంటుందని రైతులను అక్రమార్కులు నమ్మించారు. ఇందుకోసం భారీ మొత్తంలో నగదు వసూలు చేసి మట్టి సరఫరా చేస్తున్నారు. పాడి చెరువును ఇష్టారాజ్యంగా తవ్వేసి నిత్యం వందలాది ట్రాక్టర్లతో మట్టిని దోచేస్తున్నారు. భారీ యంత్రాలతో చెరువును గోతులమయంగా మార్చేశారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెరువు పూడికతీత పనులు చేసినపుడు ఉచితంగా ఆయకట్టు రైతులకు మట్టి అందించేవాళ్లమని, అలాంటిది మట్టి మాఫియా చెరువును తమ ఆధీనంలోకి తీసుకుని అక్రమంగా ఒక ట్రాక్టరు మట్టిని రూ.వేలకు అమ్ముతోందని ఆరోపిస్తున్నారు.

ఆపకుంటే ముట్టడిస్తాం



చంద్రగిరి నియోజకవర్గంలోని పలు చెరువుల్లో నిత్యం మట్టి తవ్వకాలు సాగుతున్నాయి. చెరువులు ధ్వంసమవుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక టీడీపీ నేతలు ఇష్టారాజ్యంగా ఇసుక, మట్టిని కొల్లగొట్టి రూ.కోట్లు వెనకేసుకుంటున్నారు. ప్రకృతి వనరులను నాశనం చేస్తే సహించే ప్రసక్తే లేదు. పాడి చెరువులో అక్రమ తవ్వకాలు ఆపకుంటే కలెక్టరేట్‌ను ముట్టడిస్తాం. ఈ మేరకు ఆదివారం ఉదయం 10 గంటలకు పాడి చెరువును క్షేత్రస్థాయిలో పరిశీలిస్తాం. ఆయకట్టు రైతులతో కలిసి నిరసన తెలుపుతాం.

– చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త

ఘనంగా తిరంగా ర్యాలీ

చంద్రగిరి : వీరజవాన్‌ల త్యాగాలను స్మరిస్తూ శనివారం చంద్రగిరిలో భారీ తిరంగా ర్యాలీ నిర్వహించారు. నాగాలమ్మ ఆలయం నుంచి టవర్‌క్లాక్ వరకు జాతీయ జెండాలతో ప్రదర్శన చేపట్టారు. ఎమ్మెల్యే నాని చేతుల మీదుగా అమర జవాన్ మురళీనాయక్ చిత్రపటానికి నివాళులర్పించారు.

WANTED STAFF
Lower Class Teachers : 5
Maths Teachers : 3
Full Time : 9:00 AM to 5:30 PM
Salary: 14000 to 16000
Quali.: Any Degree , Exp: Min. 2 Years
Contact Directly
DHARANI INSTITUTIONS
Near West Church, Tirupathi. Cell:9441161949

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
తిరుపతి : 99516 02971
చంద్రగిరి : 95055 17845